## ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన ఎన్నికల హామీలు నెరవేర్చాలి

- విద్య రంగానికి బడ్జెట్ లో 20 శాతం నిధులు కేటాయించాలి
- రిటైర్డ్ ఉపాధ్యాయుల పెన్షన్ ప్రయోజనాలు,పెండింగులో ఉన్న డిఎ లు,ఇతర బకాయి లు ఏక మొత్తంలో విడుదల చేయాలి
- సిపి ఎస్ ను రద్దు చేయాలి
- పిఆర్ సి అమలు చేయాలి
- విద్యాశాఖలోని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి, కాంట్రాక్టు వ్యవస్థ రద్దు చేయాలి
- గర్జించిన టీ పీ టీ ఎఫ్ నేతలు

12








- గేమింగ్, గ్యాంబ్లింగ్, గంజాయి, మాదకద్రవ్యాలు పూర్తిగా రూపుమాపాలి
- పిఓ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- సిబ్బంది విధులలో నిజాయితీ కలిగి ఉండాలి
- రోడ్డు భద్రత పై రేపటినుండి వారం రోజులపాటు ప్రజాహిత కార్యక్రమాలు
- దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- ఆన్ సైట్ ఎఫైర్ ల నమోదు పెరగాలి
- నమోదైన ప్రతి కేసు పై క్షుణ్ణం గా పరిశీలన
- జిల్లా పోలీసులు అధికారులచే నెలవారి నేర సమీక్ష సమావేశం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సీసీటీవీ కెమెరాల ఏర్పాటు

# ఉద్యమంలా కొనసాగాలి

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 24, (ప్రజా జ్యోతి)

నేరాల నియంత్రణకు, నేర పరిశోధనకు సిసిటివి కెమెరా ల పాత్ర కీలకంగా వ్యవహరి స్తుందని ప్రతి గ్రామం లో ప్రతి పట్టణం సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజల కు అవగాహన కల్పిస్తూ ప్రో త్సహించాలని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలి పారు. మంగళవారం ఏఆర్ హెడ్ క్వార్టర్స్ పోలీస్ సమావే శ మందిరం లో జిల్లా పోలీసు అధికారులచే నెలవారి నేర స మీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా ఎ స్పీ మాట్లాడుతూ, జిల్లా వ్యా ప్తంగా పూర్తిగా అసాంఘిక కార్యకలాపాలను రూపుమా పే దిశగా పోలీసు విధులను చేపట్టాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులను సమస్యలను త్వరితగతిన ప రిష్కరించాలని తెలిపారు. ప్ర తి గ్రామానికి కేటాయించిన వీ పిఓ ద్వారా సమాచార వ్యవ స్థల పటిష్టం చేసుకోవాలని తె లిపారు. ముఖ్యంగా గంజా యి, గుడుంబా, మాదకద్రవ్యా లు, గ్యాంబ్లింగ్, గేమింగ్ ఇ లాంటివి జరగకుండా పర్యవే క్షించాలి అన్నారు. మార్చి నె ల చివరి వారంలో అరైవ్ అలై వ్ లో భాగంగా రోడ్డు భద్రతా పై పలు ప్రజాహిత కార్యక్రమా లను నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. సైబర్ క్రై మ్ బాధితులకు తిరిగి డబ్బులు అందే విధంగా చర్యలు చే పట్టాలని తెలిపారు.

09

## జాబ్స్ పేరుతో మోసం చేస్తు న్న ఖి లేడి అరెస్టు రిమాండ్

- జాబ్స్ ఇస్తానని మహిళలను మోసం చేస్తున్న మహిళ
- అంగన్వాడి ఉద్యోగం పేరుతో 60,000 వసూలు చేసిన మహిళ
- నార్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
- గతంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మహిళపై జాబ్ మోసం కేసులు
- బాధితులు ఎవరైనా నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించవచ్చు
- నార్నూరు ఇంచార్జ్ సిఐ ఎం ప్రసాద్



12

## భూదందా, రూ.50 లక్షలు డిమాండ్ ముగ్గురు అరెస్ట్

- మావల పోలీస్ స్టేషన్ పరిధి లో ఘటన
- నలుగురిపై కేసు, ముగ్గురు నిందితుల అరెస్ట్, ఒకరు పరారీలో
- మొబైల్ ఫోన్లు స్వాధీనం
- మావల ఎస్‌హెచ్‌ఓ రాహుల్ కాంత్ ఐపీఎస్

12



# దండేపల్లిలో మిన్నంటిన రామనామ స్మరణ

**-ఘనంగా హనుమాన్ శోభాయాత్ర**

**-పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్**



**దండేపల్లి, మార్చి 24(ప్రజాజ్యోతి ):**మండల కేంద్రంలో హనుమాన్ శోభాయాత్ర మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగింది. హనుమాన్ దీక్షా స్వాముల రామనామ స్మరణతో దండేపల్లి పులకించిపోయింది. మ్యాదరిపేట గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రారంభమైన ఈ శోభాయాత్ర.. భజనలు, నృత్యాలు, జై శ్రీరామ్ నినాదాల మధ్య ముత్యంపేట హనుమాన్ ఆలయం వరకు సాగింది.

### భక్తి పారవశ్యంలో స్వాములు

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ పాల్గొని స్వాములతో కలిసి నడిచారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన దీక్షా స్వాములు రంగురంగుల జెండాలు చేబూని, మేళతాళాల మధ్య శోభాయాత్రను నిర్వహించారు. అనంతరం ముత్యంపేటలోని దుర్గ ఫంక్షన్ హాల్‌లో స్వాములందరూ కలిసి సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సామూహిక భిక్షా (అన్నదానం) కార్యక్రమంలో పాల్గొన్నారు.

### హిందూ ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ.. ఇంతటి భారీ స్థాయిలో హనుమాన్ స్వాములు, భక్తులు తరలివచ్చి హిందువుల ఐక్యతను చాటడం శుభపరిణామమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులై కృషి చేయాలని పిలుపునిచ్చారు. శోభాయాత్రను విజయవంతం చేసిన స్వాములకు, భక్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బందెల రవి గౌడ్, పత్తిపాక సంతోష్, ఎంబడి సురేందర్, గోపతి రాజయ్య, మోటపలుకుల తులసి, బోడకుంటి వెంకటేష్, పిట్టల అశోక్, గాడికొప్పుల సురేందర్, బోడ సత్యనారాయణ, ముత్తె అనిల్, ముత్తె వెంకటేష్, నలిమెల మహేష్, సిపిరిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**జన్నారం,మార్చ్24(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజా పాలనలో రైతును రాజును చేయాలనే లక్ష్యంతో రైతులకు రైతు భరోసా డబ్బులను విడుదల చేసిన సందర్భంగా నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, గుర్రం మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, అజ్మీర నందు నాయక్, జక్కు భూమేష్, మచ్చ శంకరయ్య, మామిడిపల్లి ఇందయ్య, ముత్యం సతీష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి గణేష్, గూగులావత్ రవి నాయక్, మెస్రం రాజ్ కుమార్ , మాదాడి హనుమంతరావు, ముత్యం రాజన్న, కంప సుధీర్ కుమార్, ఓజ్జల వామన్, శంకర్ గౌడ్, గాజుల సత్తయ్య, మండాడి నాణేశ్వర్, షాకీర్ అలీ,ఆరే శిరీష్ తదితరులు పాల్గొన్నారు

# వేంపల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో బైక్ అదుపుతప్పి ప్రమాదం
# పెద్దపల్లి కు చెందిన వేమూర్ల మధుకర్ కు తీవ్ర గాయాలు

- ఘటన స్థలానికి చేరుకొని శాతగాత్రునికి ప్రథమ చికిత్స అందించి,ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి
- అతనివద్ద ఉన్న 3మొబైల్ ఫోన్లను పోలీసులకు అప్ప గించి నిజాయితీ చాటుకున్న
- 108 అంబులెన్స్ ఈఎంటి అజయ్ కుమార్, పైలట్ శ్రవణ్



**మార్చ్ 24, ప్రజా జ్యోతి : సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం వేంపల్లి గ్రామసమీపంలో ఉన్న రైల్వేఓవర్ బ్రిడ్జ్ సమీపంలో బైక్ అదుపు తప్పి సంభవించిన ప్రమాదం ఈ ప్రమాదం మహా రాష్ట్ర నుండి పెద్దపల్లికు వెళ్తున్న క్రమంలో బైక్ అదుపు తప్పి పడిపోయిన ప్రమాదంలో పెద్దపల్లి కు చెందిన వేమూర్ల మధుకర్ కు తీవ్ర గాయాలు సమాచారం అందు కున్న 108 సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి మానవత్వం చాటుకున్నారు. శాతగాత్రునికి సిర్పూర్(టి) ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించి అతని వద్ద ఉన్న 3 మొబైల్ ఫోన్ లను సిర్పూర్ (టి) పోలీసులకు అప్పగించామని 108 ఈఎంటి అజయ్ కుమార్ పైలెట్ శ్రవణ్ తెలిపారు.



# జాతీయ రహదారుల విస్తరణలో భూ సేకరణ త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 24, మార్చి (ప్రజా జ్యోతి):** జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా చేపట్టిన భూ సేకరణకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు సూచించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావుతో కలిసి మంగళవారం ఆయన సందర్శించి, భూ సేకరణకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న 63, 163జి జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి జిల్లాలోని భూ సేకరణ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బెజ్జూర్ మండలాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ప్రకటించాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాయవాది జావిద్ అలీ ఖాన్ డిమాండ్**



**మార్చ్ 24, ప్రజా జ్యోతి సిర్పూర్(టి)నియోజకవర్గ ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాయవాది జావిద్ అలీ ఖాన్ మాట్లాడుతూ...నియోజకవర్గాల పునర్విభజన జరిగితే, సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని బెజ్జూర్ మండలాన్ని ప్రత్యేక నియోజక వర్గంగా ప్రకటించాలని అన్నారు. నియోజకవర్గ హెడ్ కోటర్ సిర్పూర్ (టి) పరిధి నుండి బెజ్జూర్ 50 కిలోమీటర్ల దూరంలో ఉంటుందని అన్నారు. ఇప్పటివరకు అన్ని రంగాలో వెనుకబడిన బెజ్జూర్ ప్రాంతానికి సరైన ప్రధాన్యం దక్కలేదని అన్నారు. ముఖ్యంగా బెజ్జూర్ ప్రాంతానికి విద్యా వైద్య రంగాల్లో తీవ్ర కొరత ఉందని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే బెజ్జూర్ మండలాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ప్రకటించాలని అడ్వకేట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జావిద్ అలీ ఖాన్ డిమాండ్ చేశారు బెజ్జూర్‌ను నియోజకవర్గంగా ప్రకటిస్తే, ఈ ప్రాంతంలోని ఆదివాసీ గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందే అవకాశముందని అన్నారు. అలాగే ఆదివాసీ, మాలి కులస్తులతో పాటు అన్ని వర్గాలు ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. ఈ అంశంలో పార్టీ భేదాలు పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా అందరూ కలసి ఉద్యమించాలని, లాయర్, జావిద్ అలీ ఖాన్ పేర్కొన్నారు. ఇది మన భవిష్యత్తుకు సంబంధించిన అంశమని, తప్పనిసరిగా సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# వంద శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు సమిష్టి కృషి అవసరం

**ఆర్కే-5 గని అధికారులకు శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ దిశానిర్దేశం**

**మంచిర్యాల, 24, మార్చి (ప్రజా జ్యోతి):** ఈ ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో నూటికి నూరు శాతం వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ గని అధికారులకు సూచించారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఆర్కే-5 ఇంక్లైన్ గనిని మంగళవారం జి ఎం సందర్శించారు. అధికారులతో కలిసి భూగర్భంలో పని ప్రదేశాలను పరిశీలించి, ఉత్పత్తి తీరుతెన్నులను సమీక్షించారు. గనిలోని 5వ సీమ్ డెవలప్మెంట్ డిస్ట్రిక్ట్‌ను స్వయంగా పరిశీలించిన ఆయన, రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి కోసం పలు కీలక సూచనలు చేశారు. అంతకుముందు మేనేజర్ కార్యాలయంలో గని నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, ఉత్పత్తి లక్ష్యాల సాధనపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 95 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడం అభినందనీయం అని అన్నారు., మిగిలిన రోజుల్లో పూర్తి లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. 5వ సీమ్ నార్త్ సైడ్‌లో మరింత బొగ్గు వెలికితీసే అవకాశాలు ఉన్నాయని, దీంతో గని జీవితకాలం మరో రెండు నుంచి మూడు సంవత్సరాలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేసి ఆర్కే-5 గనికి పూర్వ వైభవం తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, గ్రూప్ ఇంజనీర్ భట్టాచార్య, మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, రక్షణ అధికారి శివయ్య, ఇంజనీర్ శ్యామ్ కుమార్, సర్వేయర్ ఏ. సంపత్‌తో పాటు మైనింగ్ సిబ్బంది, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ టేబుల్స్ విరాళంగా ఇచ్చిన సర్పంచ్.

**జన్నారం,మార్చ్24(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ నాలుగు టేబుల్స్ ను విరాళం గా అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాసాల నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతుల తో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో గానీ, జాతీయ ఉపకార వేతనాల్లో గానీ,టాలెంట్ పరీక్షల్లో గానీ,ఆటల పోటీల్లో గానీ జిల్లా రాష్ట్రస్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు



రాజన్న,ఉపాధ్యాయులు దాముఖ కమలాకర్,బాణావత్ ప్రకాష్, రాజన్న,గుండి నరహరి శర్మ,మరియు రిటైర్డ్ హెచ్ఎం నోముల మధుసూదన్, గట్టు మహేష్, నాగరాజు ,దేవేందర్, రాజేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# గోండు కోసారలో రూ.3 లక్షల సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 24 ప్రజా జ్యోతి :** బంబర గ్రామపంచాయతీ పరిధిలోని గోండు కొసార గ్రామంలో ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడానికి మంగళవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణాజీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ కలిసి శంకుస్థాపన చేశారు. సర్పంచ్ కృష్ణాజీ మాట్లాడుతూ, "గ్రామ పంచాయతీలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఉపాధి హామీ పథకం ద్వారా రూ.3 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నాం" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాడే సంతోష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గురునులే మెంగజి, డికొండ మహేష్, కర్నెత రామచందర్, సెల్వాట్ కార్ పెట్టు, వాడై దుర్గాజీ, మెంగు, గోపాల్ సోయం, దౌలత్



రావ్, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ చారి, ఇతర కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి దోహదం చేసే ఈ రోడ్డు, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడంతో పాటు గ్రామస్తుల రోజువారీ జీవితంలో సౌలభ్యాన్ని అందించనుందని సర్పంచ్ పేర్కొన్నారు.

# కెరమెరి మండలం ఖైరి గ్రామంలో క్రికెట్ పోటీలు ప్రారంభం

**కెరమెరి మార్చి 24 ప్రజా జ్యోతి :** కెరమెరి మండల్ కేంద్రంలోని ఖైరి గ్రామంలో మంగళవారం క్రికెట్ పోటీలు ప్రారంభించబడ్డాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ అబ్దుల్ కలాం మధుకర్ ఎస్సై పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,కొడే నాగుబాయి ఉప సర్పంచ్ వినోద్ మాజి ఉప సర్పంచ్ శ్రీరామ్ మరియు మాలి సంఘం, కెరమెరి మండల అధ్యక్షుడు కొట్రంగే తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ సభ్యుడు మునీర్ అహ్మద్, గ్రామస్తులు చందు మునేశ్వర్ మధుకర్ సతయ్య పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోటీలు యువతలో క్రీడా ఆసక్తి పెంచేందుకు, మరియు గ్రామస్థుల క్రీడా సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# రైతు భరోసా నిధులు-పంట పెట్టుబడికి ఉపయోగం



**జన్నారం,మార్చ్ 24(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజా పాలనలో రైతును రాజు చేయాలనే లక్ష్యంతో రైతులకు తొలి విడతగా రైతు డబ్బులను విడుదల చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు కుదిరే వెంకట్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా నిధులు విడుదల చేయడం వలన పంట పెట్టుబడికి ఉపయోగపడుతాయని రైతులు, అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. యాసంగి సీజన్ రైతు భరోసా డబ్బులు సకాలంలో అందడం వల్ల విత్తనాలు, ఎరువుల కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఎంతో మేలు చేకూరిందని సంతోషం వ్యక్తం చేశారు. రైతులు పెట్టుబడి కోసం ప్రైవేటు అప్పుల నుండి బయటపడతారని, వ్యవసాయం లాభసాటిగా మారుతుందని అన్నారు.

# గ్రామాల అభివృద్ధికి జర్నలిస్టుల సహకారం అవసరం!!

**జన్నారం,మార్చ్24(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు పేరం శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమం సమాజ మార్పులో జర్నలిస్టుల పాత్ర కీలకమని కొనియాడారు. గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో విలేకరులు వారధిలా పనిచేయాలని కోరారు. అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు,పారదర్శకమైన పాలన అందించడంలో ప్రెస్ క్లబ్ సభ్యుల సహకారం ఉండాలని ఆకాంక్షించారు. నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాజుల లింగన్న గౌడ్,ప్రధాన కార్యదర్శి జాడి వెంకటయ్య,కోశాధికారి శీల చంద్రశేఖర్,మందపల్లి కాంతయ్యలను పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాజుల లింగన్న గౌడ్ మాట్లాడుతూ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ,మండల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ ప్రధాన కార్యదర్శి వాసాల నరేష్,ఉపాధ్యక్షులు జిల్లపెల్లి గోపాల్,సుతారి సుమలత-వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా ఆరోగ్య సిబ్బందికి ప్రశంసలు

**మంచిర్యాల, 24, మార్చి (ప్రజా జ్యోతి):** ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఆరోగ్య సిబ్బందికి జిల్లా కలెక్టర్ మంగళవారం ప్రశంసా పత్రాలు అందజేశారు. క్షయ వ్యాధి నిర్మూలనలో వారి కృషిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో ఇప్పటివరకు 759 క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన చికిత్సలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని మెరుగుపర్చేందుకు పోషకాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా 150 మంది రోగులకు ప్రతి ఒక్కరికీ 6 వేల చొప్పున పోషకాహారం కోసం ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలోని ఎన్జీవోల సహకారంతో అన్ని రోగులకు అవసరమైన సేవలు చేరేలా చర్యలు చేపట్టారు. క్షయ వ్యాధిని తొందరగా గుర్తించడం, రోగులకు సమయానికి మందులు అందించడం, అలాగే వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచడం కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో క్షయ వ్యాధి నియంత్రణకు సమిష్టి కృషి కొనసాగుతుందని, ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# తల్లిదండ్రుల సంరక్షణకు తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

- మంచిర్యాల జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య నాయకుల హర్షం
- ఉద్యోగుల వేతనాల నుంచి 15 శాతం లేదా 10 వేలు మినహాయింపు వృద్ధులకు నేరుగా జమ



**మంచిర్యాల, 24, మార్చి ( ప్రజా జ్యోతి ):** వృద్ధాప్యంలో తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తల్లిదండ్రుల మద్దతు బిల్లుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుతో వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ చట్టం ప్రకారం, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ తల్లిదండ్రులను ఆదరించకపోతే, వారి వేతనాల నుంచి 15 శాతం లేదా 10 వేలలో ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని మినహాయించి, నేరుగా తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ నిర్ణయం వృద్ధుల సంక్షేమానికి, వారి ఆత్మగౌరవ పరిరక్షణకు దోహదం చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. మానవీయ దృక్పథంతో తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర వ్యాప్తంగా వయోవృద్ధులకు ఓదార్పునిస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు సైండ్ల మొండయ్య, ప్రధాన కార్యదర్శి కె.ఎం.ఎస్. రెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తల్లిదండ్రుల సంరక్షణపై ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం అమలులో కచ్చితత్వం ఉండాలని వారు కోరారు. ముఖ్యమంత్రి సహా ఈ చట్ట రూపకల్పనలో భాగమైన అందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా రవాణాను కాపాడుకుందాం ఆర్టీసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం

- ఆర్టీసీ డిపో ఎదుట సీఐటీయు ఆందోళన
- విద్యుత్ బస్సులను ఆర్టీసీకే ఇవ్వాలి ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్

**మంచిర్యాల, 24, మార్చి (ప్రజా జ్యోతి):** తెలంగాణలో ప్రజా రవాణాను కాపాడుకోవాలని, టీజీఆర్టీసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. విద్యుత్ బస్సులను ఆర్టీసీకే కేటాయించాలని, ఉద్యోగులు, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. మంచిర్యాల పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదుట సీఐటీయు ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిందని గుర్తు చేశారు. దీనివల్ల ప్రజల అవసరాలు పెరిగిన నేపథ్యంలో బస్సుల సంఖ్య పెరిగి, కొత్త ఉద్యోగాలు వస్తాయని ఆశించామని అన్నారు.అయితే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంవీ యాక్ట్-2019, విద్యుత్ బస్సుల విధానం కారణంగా ఆర్టీసీ సంస్థలు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటు న్నాయని తెలిపారు. విద్యుత్ బస్సుల అమలు విధానం వల్ల ఆర్టీసీ బలహీనపడి, ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలు ఆధిపత్యం చెలాయించే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రైవేట్ సంస్థలకు ఇస్తున్న సబ్సిడీలను ఆర్టీసీకే ఇవ్వాలని, ఆర్టీసీ సంస్థలే నేరుగా విద్యుత్ బస్సులను కొనుగోలు చేసుకునేలా అవకాశాలు కల్పించాలని కోరారు. బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని, ఆర్టీసీ బస్సుల నిర్వహణ ఖర్చు మరియు ఆదాయం మధ్య వ్యత్యాసాన్ని (వయబిలిటీ గ్యాప్ ఫండ్) ప్రభుత్వం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే విద్యుత్ బస్సుల బాడీ ఫ్యాబ్రికేషన్ పనులను ఆర్టీసీ వర్క్‌షాపుల్లోనే చేపట్టాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి దాసరి రాజేశ్వరి, నాయకులు చల్లూరి దేవదాస్, గోమాస ప్రకాష్, రబియా, కుమారస్వామి, సంతోష్, సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# లక్ష్మీపూర్ అంగన్వాడీలో ఘనంగా అన్నప్రాసన కార్యక్రమం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 24 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లోని లక్ష్మీపూర్ గ్రామంలో మంగళవారం సాంప్రదాయబద్ధంగా అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ కొబ్రాగడే రాజ్‌కుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. చిన్నారుల జీవితంలో ముఖ్యమైన ఘట్టంగా భావించే ఈ అన్నప్రాసన కార్యక్రమానికి గ్రామస్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం సందర్భంగా చిన్నారులకు మొదటిసారిగా అన్నం తినిపించి, వారి ఆరోగ్యం, ఆయుష్షు, అభివృద్ధి కోసం పెద్దలు ఆశీర్వదించారు. తల్లిదండ్రులు ఆనందంతో పాల్గొని ఈ వేడుకను మరింత ఉత్సాహంగా మార్చారు. అంగన్వాడీ సిబ్బంది కార్యక్రమాన్ని శ్రద్ధగా, సక్రమంగా నిర్వహించగా, హాజరైనవారు వారి కృషిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయాలను కొనసాగించడమే కాకుండా, చిన్నారుల ఆరోగ్యం, పోషణపై అవగాహన పెంపొందించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు

# బీజేపీ పాలనలో పేదలపై భారాలు కార్పొరేట్లకు లాభాలు

- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



**మంచిర్యాల, 24 మార్చి (ప్రజా జ్యోతి):** ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజల పాలన ఉండాలని చెప్పుకునే ప్రభుత్వం ప్రస్తుతం ప్రజలకే వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటోందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తీవ్రంగా విమర్శించారు. దేశంలోని పేదల ప్రయోజనాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, కార్పొరేట్ సంస్థలకు ప్రాధాన్యత ఇస్తోందని ఎంపీ ఆరోపించారు. ఉపాధి హామీ పథకం పేదల జీవనోపాధికి ఎంతో ముఖ్యమని, సంవత్సరానికి 100 రోజుల పని కల్పించడం ద్వారా వారికి కనీస ఆదాయం లభించాల్సి ఉందని ఆయన అన్నారు. కానీ ప్రస్తుతం ఇచ్చే వేతనాలు సరిపోవడం లేదని, రోజుకు 200 తో పేదవాడి జీవితం సాగడం కష్టమని స్పష్టం చేశారు.ఇదే సమయంలో పెద్ద కార్పొరేట్ కంపెనీలకు, ముఖ్యంగా అదాని, అంబానీ వంటి సంస్థలకు భారీగా టాక్స్ రాయితీలు ఇస్తున్నారని విమర్శించారు. విదేశీ కంపెనీలకు డేటా సెంటర్ల పేరుతో లక్షల కోట్ల రూపాయల టాక్స్ సడలింపులు ఇస్తూ, పేదల కోసం ఉన్న పథకాలను మాత్రం తగ్గించడం అన్యాయమని అన్నారు. పేదవాడికి సహాయం చేయాల్సిన సమయంలో డబ్బు లేదని చెప్పే ప్రభుత్వం, కార్పొరేట్ కంపెనీలకు మాత్రం లక్షల కోట్ల రాయితీలు ఇవ్వడం స్పష్టమైన ద్వంద్వ వైఖరి అని గడ్డం వంశీ కృష్ణ ఘాటుగా విమర్శించారు. పేదలు, రైతులు, కార్మికుల సంక్షేమాన్ని కాపాడే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాలని, ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి వారికి తగిన వేతనాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# టార్పాలిన్ లేకుండా ఇసుక రవాణా, వాహనదారులు ఆవేదన

**ట్రాక్టర్లు భద్రతా నిబంధనలు పాటించాలి**



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 24ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ మండలం లోని చోర్ పెల్లి నుంచి సుమారు 10 కిలోమీటర్లు దూరంలో వాంకిడి వరకు ఇసుక రవాణా నిబంధనలు పాటించబడకపోవడం పై వాహనదారులు మరియు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల ప్రకారం, ట్రాక్టర్లలో ఇసుకను టార్పాలిన్ లేకుండా తరలించడం వల్ల రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులకు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తూ చెప్పారు, “ట్రాక్టర్ వెంటనే పోతే ఇసుక కళ్లలోకి పడుతుంది, ఇది ప్రమాదానికి కారణం అవుతుంది.” ప్రజల అభిప్రాయం ప్రకారం, గాలి కారణంగా ఇసుక వాహనదారుల కళ్లలోకి పడుతూ ప్రమాదాలకు దారి తీస్తోంది, ఇది రహదారి భద్రతను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. గ్రామస్థులు, ట్రాక్టర్ యజమానులు భద్రతా నిబంధనలు పాటిస్తూ టార్పాలిన్ కప్పి ఇసుక రవాణా చేయాలని కోరుతున్నారు. అంతేకాక, సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ప్రతి వర్షపు బొట్టును ఒడిసి పట్టుకొని నీటిని పొదుపుగా వాడుకోవాలి

**కొమరం భీం జిల్లా ప్రతినిధి మార్చి 24 ప్రజా జ్యోతి :** వర్షపు నీటిని ఇంకించి కరువును జయిస్తేనే మానవాలికి మనుగడ ప్రతి వర్షపు బొట్టును ఒడిసి పట్టు కోవాలని కొమురం భీం జిల్లా కలెక్టర్ హరిత అన్నారు కొమరం భీమ్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని జంబుగా గ్రామంలో రైతు నివేదికలో భూగర్భ జల శాఖ సమృద్ధి సొసైటీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రపంచ నీటి దినోత్సవం 2026 కార్యక్ర మానికి కలెక్టర్ హరిత పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్నో దేశాలు సముద్రపు ఉప్పు నీటిని శుద్ధి చేసుకుని వినియోగిస్తున్నారని కానీ మన దేశంలో బోర్లు, బావులు, చేతి పంపుల ద్వారా వచ్చేశుద్ధమైన నీటిని వినియోగిస్తున్నాం అని తెలిపారు. ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టుకొని సురక్షితమైన భూగర్భ నీటి మట్టాన్ని పెంచాలని వాగులపై చెక్ డ్యాములు, నీటి కుంటలు,బోర్ల సమీపంలో ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా వర్షపు నీరు భూమిలో ఇంకి నీటి మట్టం పెరుగుతుందని దీని ద్వారా సాగు నీటి, త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు ఏటా సాధారణ వర్షపాతం కంటే ఎక్కువే నమోద వుతున్న, పుష్కలంగా నీరు పొదుపుగా వినియోగిం చుకోకపోవడం, ఇంకించే



ప్రయత్నాలు చేయకపోవడం వల్ల భూగర్భ నీటిమట్టం పడిపోయి సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రజావాణిలో చాలా ధరఖాస్తులు చేతి పంపులు మంజూరు చేయా లని అర్జీలు వస్తుంటాయని తెలిపారు. భూగర్భ నీటి మట్టం పెర గాలంటే ప్రతి ఇంటింటికి ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఒకప్పుడు ఇంట్లో అవసరా లకు మహిళలు చాలా దూరం నుండి నీటిని తీసుకు వచ్చేవారని నేడు ప్రభుత్వం ఇంటింటికి శుద్ధ జలాన్ని అందిస్తుందని, వాటిని సక్రమంగా విని యోగించుకోవాలన్నారు కార్యక్రమంలో జిల్లా భూగర్భ నీటి వనరుల శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకట్, ఉద్యానవన శాఖ అధికారి నదీశీ, ఇ.ఇ మిషన్ భగీరథ, సిద్ధిక్ ఫిషరీస్, ఏడి సాంబశివరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముఫ్త్ బిజిలి యోజన ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు

**☞ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 24, మార్చి (ప్రజా జ్యోతి):** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చి విద్యుత్ బిల్లులను తగ్గించ డమే లక్ష్యంగా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఈ పథకానికి సంబంధించిన ప్రచార వాహనాన్ని రెడ్‌కో ఆదిలాబాద్ డీఎం ఎల్. శ్రీనివాస్, టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ రాజన్న తదితర అధికారులతో కలిసి మంగళవారం ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల పైకప్పులపై (రూఫ్‌టాప్) సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని ప్రతి నెల 360 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందవచ్చని తెలిపారు.దేశ వ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా ఈ పథకం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 1 కిలోవాట్‌కు 30 వేల వరకు, 2 కిలోవాట్లకు 60 వేల వరకు రాయితీ లభిస్తుందని, 3 కిలోవాట్లు మరియు అంతకంటే ఎక్కువ సామర్థ్యానికి 78 వేల వరకు సబ్సిడీ అందుతుందని తెలిపారు. ఈ రాయితీ మొత్తాన్ని నేరుగా వినియోగదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారని చెప్పారు.సోలార్ వినియోగం ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గడమే కాకుండా కాలుష్యాన్ని కూడా నియంత్రించవచ్చని, అదనంగా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేస్తే



నెట్ మీటరింగ్ ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. గృహ విద్యుత్ కనెక్షన్ ఉన్న వారు, సొంతంగా సోలార్‌కు అనుకూలమైన రూఫ్‌టాప్ కలిగి ఉండాలని, గతంలో సోలార్ సబ్సిడీ పొందని వారు మాత్రమే అర్హులని తెలిపారు. జాతీయ పోర్టల్ www.pmsuryaghar.gov.in` ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికృత వెండర్ల ఎంపిక, దరఖాస్తు స్థితి ట్రాకింగ్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. 3 కిలోవాట్ల వరకు సోలార్ వ్యవస్థల కోసం గ్యారంటీ లేకుండా తక్కువ వడ్డీ రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డీఈ డి. మల్లేశం, ఏడీఈ (కమర్షియల్) జి. మోహన్ రెడ్డి, ఏడీఈ (రూరల్) రాజశేఖర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# విరివిగా జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**మంచిర్యాల, 24, మార్చి (ప్రజా జ్యోతి):** ప్రజల ప్రాణాలను కాపాడే మందుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డెమొక్రటిక్ సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం జనరిక్ మందుల వినియోగంపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నప్పటికీ, ప్రజల అవసరాలకు అనుగుణంగా జన ఔషధి కేంద్రాలు మాత్రం తగిన స్థాయిలో లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ ఫార్మసీ దుకాణాలు ప్రత్యేక సభ్యత్వాల పేరుతో తక్కువ ధరలకు మందులు, పరీక్షలు అందిస్తామని ప్రచారం చేయడంతో ప్రజలు ఆకర్షితులవుతున్నారని, దీంతో వారు ఆ దుకాణాల వైపు మళ్లుతున్నారని తెలిపారు.

# కొట్నాక భీమ్రావ్ చిల్డ్రన్స్ పార్క్ అభివృద్ధికి మున్సిపల్ చైర్మన్ కృషి

**అసిఫాబాద్ టౌన్ , 24 మార్చి ప్రజా జ్యోతి :** కొమరం భీం ఆసిఫాబాద్ పట్టణంలోని ప్రసిద్ధ కొట్నాక భీమ్రావ్ చిల్డ్రన్స్ పార్క్ అభివృద్ధి కోసం ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. పార్క్‌ను స్వయంగా సందర్శించిన చైర్మన్ ఆకాష్, పార్కులో ఉన్న పలు స్పింక్లర్లకు మరమ్మత్తులు చేయిస్తూ, సందర్శకుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. వేసవి కాలం సమీపిస్తున్నందున సందర్శకుల సంఖ్యలో పెరుగుదల ఉంటుందని, అందువల్ల పార్కుకు అన్ని రకాల సౌకర్యాలు అందించాలని ఆయన చెప్పారు. చైర్మన్ ఆకాష్ మాట్లాడుతూ, “పిల్లలకు, కుటుంబాలకు సరదా, వినోదం, సురక్షితమైన వాతావరణాన్ని అందించడం మా ప్రధాన లక్ష్యం. పార్క్ అభివృద్ధి కోసం అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటాము“ అని తెలిపారు. అసిఫాబాద్ నగరంలోని ప్రజలు, ముఖ్యంగా చిన్నపిల్లలు, ఈ పార్క్‌ను తరచుగా సందర్శించే అవకాశం కలిగేలా, పార్క్‌లో సౌకర్యాలు మెరుగుపరిచే పనులను పలు దశలలో కొనసాగిస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు

# శ్రీరామనవమి వేడుకల కోసం మున్సిపల్ ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు

**ఆసిఫాబాద్ టౌన్ మర్చి 24 ప్రజా జ్యోతి :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జనకాపూర్ లోని శ్రీ కోదండరామ ఆలయం వద్ద మంగళవారం మున్సిపల్ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశు ద్ధ్య కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ గజానంద్ మరియు స్థానిక కౌన్సిలర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంలో మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ మున్సిపల్ సిబ్బందికి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వేడుకలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు అందించాలని పలు కీలక సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండు భారతి, చిలువేరు వెంకటేశ్వర్లు, జాడి వినోద్, నాయకులు సిహెచ్ రవి, శైలేష్, ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అత్యధిక గురుకుల సీట్లు సాధించిన అక్కపెల్లిగూడ పాఠశాల

**జన్నారం,మార్చ్24(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం మంగళవారం రోజు విడుదల చేసిన గురుకుల పరీక్ష ఫలితాల్లో మండలంలోని అక్కపెల్లిగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాష్ట్ర స్థాయిలో అత్యధిక గురుకుల సీట్లు సాధించి విజయ దుందుభి మోగించింది. అక్క పెల్లి కూడా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 22 మంది విద్యార్థులు గురుకుల విద్యాసంస్థలో జరిగిన ప్రవేశ పరీక్షకు అర్హత సాధించినట్లు ఎంఈఓ విజయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాటశాలలో ఇన్ని గురుకుల సీట్లు సాధించడం రాష్ట్రస్థాయిలో మొట్ట మొదటిసారి అని కొనియాడారు. విద్యార్థులు ఇంత పెద్ద మొత్తంలో సీట్లు సాధించడానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్,ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్, కరుణ, మౌనిక, మహేష్, శ్రీకాంత్, సుదీప, శ్రీలత, నాజియా లను ఎంఈఓ విజయ్ కుమార్ తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.




**వివేకానంద పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు**

జన్నారం మండలంలోని కలమడుగు వివేకానంద ఆంగ్లమ పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు గురుకులాలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ అమరగొండ సతీష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 90 శాతానికి పైగా మొదటి పేస్ లోనే 15 మంది విద్యార్థులు ఉత్తీర్ణ సాధించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. వివేకానంద పాఠశాల కంప్లీట్ పాఠశాల అనడానికి ఇదొక నిదర్శనమని దీనికి సహకరించిన ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. గురుకులానికి ఎంపికైన విద్యార్థులను పొడసల కరస్పాండెంట్ సతీష్ గౌడ్,ఇంచార్జి తిరుపతి గౌడ్,మహేష్ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. కామన్ పెల్లి పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు జన్నారం మండలంలోని కామన్ పెల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు గురుకులాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమల శ్రీనివాస్ తెలిపారు.గురుకులాలకు ఎంపికైన విద్యార్థుల ను ప్రధానోపాధ్యాయులు సీమల శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# శ్రీరాంపూర్ ఏరియాలోని ట్రేడ్స్‌మెన్స్ సమస్యలను పరిష్కరించాలి

**ఏరియా జీఎం శ్రీనివాస్‌కు వినతి పత్రం**

**మంచిర్యాల, 24 మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో ట్రేడ్స్‌మెన్స్ (ఎలక్ట్రిషియన్లు, ఫిట్టర్లు తదితరులు) ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని ట్రేడ్స్‌మెన్స్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జనరల్ మేనేజర్ మునుగంటి శ్రీనివాస్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టూల్స్, టూల్ బ్యాగ్స్, సేఫ్టీ గ్లోవ్స్ వంటి ప్రాథమిక సదుపాయాలు అందించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని తెలిపారు. ఉద్యోగుల చేత టూల్స్ కొనిపించడం అన్యాయమని అన్నారు. టెక్నీషియన్ కొరత ఉన్నప్పటికీ ఉన్న సిబ్బందిపై అధిక పని భారం మోపు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అత్యవసర పనుల పేరుతో పిలిపించినప్పటికీ ఈ అండ్ ఎం సిబ్బందికి ఓవర్ టైమ్ లేదా అదనపు మస్టర్ ఇవ్వకపోవడం జరుగు తోందని, అదే సమయంలో మైనింగ్ సిబ్బందికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం స్పష్టమైన వివక్షతగా ఉందని విమర్శించారు.హెల్పర్లు లేకపోవడం, సూపర్విజన్ లోపం, ప్రమోషన్ అవకాశాలు లేకపోవడం, సరైన శిక్షణ అందించకపోవడం, సేఫ్టీ ఎక్విప్‌మెంట్ లోపం, రెస్ట్ రూమ్స్ మరియు పిట్ హెడ్ బాత్ సౌకర్యాలు లేకపోవడం వంటి అనేక సమస్యలు కొనసాగుతున్నాయని, పాత ఎలక్ట్రికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కేబుల్స్, సబ్‌స్టేషన్స్, కమ్యూనికేషన్ వ్యవస్థల లోపాలు పనిలో ఆటంకాలు కలిగిస్తు న్నాయన్నారు. అదనంగా కోల్ మైన్స్ రెగ్యులేషన్స్ 2017 మరియు డీజీఎంఎస్ నిబంధనలను ఉల్లంఘిస్తూ కార్మికుల భద్రతను ప్రమాదంలోకి నెడుతున్న పరిస్థితులు కొనసాగుతున్నాయని వారు హెచ్చరించారు.

ఈ నేపథ్యంలో యూనియన్ తరపున క్రింది ప్రధాన డిమాండ్లు ఉంచారు: ఎలక్ట్రిషియన్లకు టూల్స్, టూల్ బ్యాగ్స్, సేఫ్టీ గ్లోవ్స్ మరియు పీపీఈ వెంటనే అందించాలని, ఉద్యోగుల చేత టూల్స్ కొనిపించే విధానాన్ని వెంటనే నిలిపివేయాలని, టెక్నీషియన్ కొరతను దృష్టిలో ఉంచుకొని మాన్‌పవర్ పెంచాలన్నారు.ఈ అండ్ ఎం సిబ్బందికి చేసిన అదనపు పనికి ఓవర్ టైమ్ / అదనపు మస్టర్ ఇవ్వాలని, సమాన విధానం అమలు చేయాలని,ద హెల్పర్లు నియమించి, ప్రతి షిఫ్ట్‌లో సూపర్వైజర్ కేటాయించాలన్నారు. సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ అవకాశాలు కల్పించాలని, వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్ మరియు డీజీఎంఎస్ ప్రకారం సేఫ్టీ శిక్షణ నిర్వహించాలని, నాణ్యమైన సేఫ్టీ ఎక్విప్‌మెంట్ అందించాలని, రెస్ట్ రూమ్స్ మరియు పిట్ హెడ్ బాత్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని,ఎలక్ట్రికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఆధునికీకరించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ డిమాండ్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో యూనియన్ తరపున తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెట్టి శంకరరావు, పేరం రమేష్, గరిగె స్వామి, రవీందర్ రెడ్డి, గుర్రపు సతీష్, మరేపల్లి బాపు, మారుతి, గోపాల్ రెడ్డి, రమేష్, నంబయ్య తదితరులు పాల్గొన్నారు.






# పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 24 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని ఇంధని గ్రామపంచాయతీలో పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ నాగోసే రమేష్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల ప్రాముఖ్యతను వివరించి, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, లాలజి పశువులకు టీకాలు చేశారు. గ్రామస్తులు వెంటకేష్, శ్రీను, పండు, శంకర్, మల్లేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని పశువుల ఆరోగ్య సంరక్షణకు తనిఖీ చేశారు.

# ఒలంపియాడ్ లో మందమర్రి శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**మందమర్రి టౌన్ మార్చి 24 ప్రజా జ్యోతి :** దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్(×చీూజా) పరీక్షల్లో స్థానిక మందమర్రికి చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరీక్షల్లో మొదటి బహుమతి తుంగ పిండి వర్షత్ 8వ తరగతి లెనోవా టాబ్, గోల్డ్ మెడల్, రెండవ బహుమతి బండారి విష్ణువర్ధన్ 6వతరగతి దండు దేవాన్ష 5వతరగతి స్మార్ట్ వాచ్, గోల్డ్ మెడల్, మూడవ బహుమతి గోవర్ధనగిరి శ్రీ సుధామినీ 7వతరగతి మరియు దండు దేశిక 3వతరగతి రెడ్ బోల్ట్ బ్యాగ్ + గోల్డ్ మెడల్, నాలుగవ బహుమతి సిరికొండ సాద్విన్ 10వతరగతి చెరుకు శ్రీమన్ 8వతరగతి, పొన్నం శ్రీ కరణ్4వతరగతి స్పోర్ట్ వాచ్, గోల్డ్ మెడల్, ఐదవ బహుమతి సబ్బని అనిక 9వతరగతి, అక్కేపల్లి లాస్య, కొయ్యాడ సాహిత్ గౌడ్ 5 వతరగతి లంచ్ బాక్స్ ,గోల్డ్ మెడల్, 138 మంది విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు గోల్డ్ మెడల్ సాధించి ఎంతో ప్రతిభ కనబరచాలరని ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం అరవింద రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ నాగరాజు, ప్రైమరీ కోఆర్డినేటర్ జయశ్రీ, పాఠశాల ప్రిన్సిపల్ రమేష్, డీన్ రవికుమార్, ఒలంపియాడ్ ఇన్చార్జ్ శ్యామల, రవీనా, ప్రైమరీ ఇన్చార్జ్ సునీత, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ తిరుమల తో పాటు ఉపాధ్యాయినిఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# వేసవికాలం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి





జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చి 24 ,( ప్రజాజ్యోతి ):** వేసవికాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. వేసవికాల ప్రణాళికపై సంబంధిత అధికారులతో మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, తీవ్రమైన ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని వివరించారు. వడదెబ్బన బారినపడిన ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలలోనే మెరుగైన చికిత్స అందించాలని అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేలా, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో బస్టాండ్లు, ప్రధాన కూడళ్ళు, జన సంచారం అధికంగా ఉన్న ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలకు విరివిగా ఓఆర్ఎస్ పొట్లాలు పంపిణీ చేస్తూ ఉండాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు, ఉపాధి హామీ కూలీలు అధిక ఉష్ణోగ్రత సమయంలో జాగ్రత్తవగా ఉండాలని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది అందుబాటులో ఉంటూ, వడదెబ్బ సమస్యలతో ఆసుపత్రులకు వచ్చే జనాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. జిల్లాలో ఎక్కడా కూడా ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైనచోట బోరు బావులకు మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలన్నారు. ఎక్కడైనా నీటి ఇబ్బందులు ఏర్పడితే, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, సమస్యలు తీర్చాలన్నారు. వేసవిలో అగ్నిప్రమాదాలు ఎక్కువ సంభవించేందుకు ఆస్కారం ఉన్నందున అగ్నిమాపక శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బందోబస్తు భూమిపై అక్రమ నిర్మాణం బాధితులకు న్యాయం ఎక్కడ

- ఫిర్యాదు చేసిన వారిపైనే కేసులు ఎస్ఐ వ్యవహారంపై ఆగ్రహం
- వృద్ధురాలిపై కూడా కేసు పోలీసుల నిర్లక్ష్యం
- పేదలపై కేసులు, బలవంతులకే మద్దతా? వాంకిడి ఘటన కలకలం
- ఆధారాలు చూపించినా వినని పోలీసులు బాధితుల ఆవేదన
- భూమి వివాదంలో దౌర్జన్యం యువకుడిపై దాడి ఆరోపణలు
- సివిల్ విషయాల్లో జోక్యం ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ మార్చి 24 :** వాంకిడి కలన్ లో భూమి వివాదం ఉద్రక్తతకు దారి తీసింది. సర్వే నెంబర్ 117లో విస్తీర్ణం 10 లి 18, ఫీట్ల విస్తీర్ణంలో ఉన్న కి. శే దుర్గం భిక్యా బందోబస్తు పట్టా భూమిలో వాంకిడి గ్రామానికి చెందిన రామగిరి గోవర్ధన్ అనే వ్యక్తి అక్రమంగా బాత్రూం నిర్మాణం కోసం గుంతలు త్రవ్వినట్లు వారసులు ఆరోపించారు. దినిని అడ్డుకునేందుకు వారసులైన గేడం తారాబాయి దుర్గం తిరుపతి సెల్వట్కార్ మానిక్ రావ్ వెళ్ళగా గోవర్ధన్ మరియు అతని కుమార్తె మదిశెట్టి మమత వారితో తగాదాకు దిగినట్లు తెలిపారు సమస్య పరిష్కారానికి బాదితులు మద్యాహ్నసమయంలో పోలీస్ స్టేషన్ ను అశ్రయించగా వారిని సాయంత్రం వరకు వేచి ఉంచిన ఎస్,ఐ అనంతరం వచ్చిన గోవర్ధన్ మమత ల పిర్యాదు ను మాత్రమే స్వీకరించి బాదితుల మాట వినకుండానే విచారణ లేకుండ కేసు నమోదు చేసినట్లు ఆరోపించారు, ఈ కేసులో బాదితుల తో పాటు వెళ్ళిన సామాజిక కార్యకర్త ఎస్. అర్. ఎఫ్, జిల్లా అద్యక్షుడు గేడం హిరీషన్ పై, మరియు ఇంటి వద్ద ఉన్న 78, సంవత్సరాల వృద్దురాలు సెల్వట్కార్ మిరాబాయి పై కూడా ఎస్, ఐ మహేందర్ కేసు నమోదు చేసినట్లు బాదితులు తెలిపారు మరియు 3/3/2026, నాడు భిక్యా మనుమడు గేడం సందీప్ కుమార్ , తారాబాయి, మిరాబాయి భూమిలోకి వెళ్ళగా గోవర్ధన్ మమతలు వారి వంట సామాగ్రి మంచం తదితర వస్తువులను బయటపడేసినట్లు ఆరోపించారు ఈ విషయమై మళ్లీ పోలీస్ స్టేషన్ కు వెళ్ళగా ఎస్, ఐ మహేందర్ వారిని సాయంత్రం వరకు వేచి ఉంచి అనంతరం సర్వే నెంబర్ 117కు సంబంధించిన పట్టాజీరక్స్, 2000నుండి 2021వరకు ఉన్న ఈ. సి రికార్డులు వంటి పత్రాలు చూపించిన నమ్మకుండా ఫోర్జరీ వ్రేలి ముద్రల నకిలి బాండ్ పేపర్ జిరాక్స్ తప్ప ఏలాంటి ఆధారాలు లేకుండానే గోవర్ధన్ భూమి అని ప్రకటించినట్లు తెలిపారు. అంతేకాక మీరు వెళ్లి నిర్మాణం పనులు చేసుకొండి ఏవరు ఏమి చేయలేరు నేను చూసుకుంటాను అంటూ గోవర్ధన్ కి మద్దతుగా మాట్లాడినట్లు ఆరోపించారు, అదే సమయంలో తారాబాయి, మిరాబాయి సమక్షంలో గేడం సందీప్ కుమార్ ను ఎస్, ఐ మహేందర్ శారీరకంగా దాడి చేసినట్లు తెలిపారు. గాయపడిన సందీప్ కుమార్ 5/3/2026,న ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి లో చికిత్స పొందినట్లు సమాచారం ఈ ఘటనపై బాదితులు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేసినట్లు తెలిపారు విచారణ లేకుండ, అమాయకులు, వృద్దులు, నిరక్షరాసులపై కేసులు నమోదు చేయడం, సివిల్ విషయాల్లో జోక్యం చేసుకోవడం, పేదలను భాయభ్రాంతులకు గురి చేయడం, గెడం సందీప్ పై దాడి చేయడం వంటి అంశాల పై ఎస్, ఐ మహేందర్ పై కఠిన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు..

# గ్రామ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి ఇక లేరు



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 24 ప్రజా జ్యోతి :** కొమరం భీమ్ జిల్లాలోని కెరమెరి మండలం పరిధిలో ఉన్న మోడీ గ్రామం గ్రామానికి చెందిన గ్రామ పటేల్ ఆత్రం నాందేవ్ మరణం గ్రామంలో విషాదాన్ని నింపింది. మంగళవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఆయన తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను మెరుగైన చికిత్స కోసం ఆసిఫాబాద్ కు అంబులెన్స్‌లో తరలించారు. అయితే మార్గమధ్యంలోనే ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వెంటనే ఆసిఫాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ కు చేర్చారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ, ఆయనను కాపాడలేకపోయినట్లు డాక్టర్లు తెలిపారు. చికిత్స పొందుతూ ఆయన మృతిచెందినట్లు అధికారికంగా ధృవీకరించారు. గ్రామ పటేల్‌గా ఆత్రం నాందేవ్ గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారు. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే గ్రామస్తులు, బంధువులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి చేరుకున్నారు ఈ ఘటనతో మోడీ గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. గ్రామస్తులు ఆయన సేవలను స్మరించుకుంటూ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు సానుభూతి తెలిపారు.

# వైద్యం కొరకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కొమురం భీం, ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత

**మార్చి: 24, ప్రజా జ్యోతి : సిర్పూర్ టి నియోజకవర్గ ప్రతినిధి:** వైద్యం కొరకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హరిత ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టరు, మందుల నిల్వల గదిని, ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.హరిత మాట్లాడుతు వైద్య సిబ్బంది సమయపాలన పాటించి వైద్యం కొరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సమయపాలన పాటించి పార దర్శకంగా జవాబు దారితనంగా విధులు నిర్వహించాలని కోరారు. అనుమతి, లేకుండా గైర్ హాజరు అయ్యే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కె.హరిత ఆకస్మిక తనిఖీ నిర్వహించి విద్యార్థుల హాజరు పట్టిక, మెను పట్టిక, సరుకుల నిల్వల గది,వంట గదిని పరిశీలించారు.విద్యార్థు లకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని మెను ప్రకారం వడ్డించాలని అన్నారు. విద్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్య బోధనను అందించి, విద్యార్థుల ఆరోగ్యం పై దృష్టి సారించాలని విద్యార్థులకు అర్థమయ్యే పద్దతిలో బోధించాలన్నారు.



# నీటి సంరక్షణలో మహిళల పాత్ర కీలకం

**భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు శ్రీనివాస్ బాబు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చి 24 ,( ప్రజాజ్యోతి ):** మామడ మండలంలోని బండల్ ఖానాపూర్ గ్రామంలో మంగళవారం ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో 'అవల్ రూరల్ లైవిలిహుడ్ ఎంపవర్ మెంట్ సొసైటీ' (స్వచ్ఛంద సంస్థ) సహకారంతో అవగాహన సదస్సు నిర్వహించారు. 'నీరు, లింగ సమానత్వం' అనే ఇతివృత్తంతో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జల శాఖ ఉపసంచాలకులు పి. శ్రీనివాస్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా భూగర్భ జలాలను పొదుపుగా వాడుకోవాలని, భావి తరాల కోసం నీటి సంరక్షణ పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు. ముఖ్యంగా నీటి నిర్వహణలో మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతల నిర్మాణం



చేపట్టాలని, వృధాగా పోయే ప్రతి నీటి బొట్టును భూమిలోకి మళ్లించాలని కోరారు. గ్రామస్థులంతా నీటి పొదుపును ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో నీటిని పొదుపుగా వాడుతూ ఆదర్శంగా నిలుస్తున్న పలువురిని ఈ సందర్భంగా శాఖా పరంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల విద్యార్థుల సామర్థ్యాల పెంపే లక్ష్యంగా విద్యా బోధన సాగాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చి 24 ,( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ బడుల్లో, విద్యార్థుల సామర్థ్యాల పెంపుదలనే లక్ష్యంగా విద్యాబోధన సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అన్నారు. మంగళవారం సారంగాపూర్ మండలం చించోలి బి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వారితో మాట్లాడుతూ, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారో లేదో వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా బడికి రావాలని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అన్ని శ్రద్ధగా వినాలని పేర్కొన్నారు. వేసవికాలం వల్ల మధ్యాహ్నం నుంచి పాఠశాలకు సెలవు ఉంటుందని, మధ్యాహ్నం వేళల్లో ఎండ అధికంగా ఉన్నందున విద్యార్థులు బయట తిరగకుండా ఇళ్లలోనే ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. భోజనశాల లేదన్న విషయం విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ భోజనశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, ప్రతిరోజు విద్యార్థులందరికీ ప్రతిరోజు శుచి శుభ్రతలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. పిల్లలకు ఎటువంటి సమస్యలు కలగకుండా చూసుకోవాలని వివరించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, ఇప్పటివరకు పూర్తయిన



పరీక్షలు, ఇంకా మిగిలి ఉన్న పరీక్షల వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పరీక్షలన్నీ విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. పరీక్షలపై ఎటువంటి భయం అవసరం లేదని, ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థులతో బోర్డుపై గణితం లెక్కలను చేయించారు అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం నాణ్యవంతంగా ఉందని ప్రశంసించారు. మిగతా పనినంతటిని త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశం చేసుకోవాలన్నారు ఈ తనిఖీలలో డీఈవో భోజన్న, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీకాంత రావు, సర్పంచ్ సాయన్న, పంచాయితీ కార్యదర్శి సౌజన్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జువె నైల్ జస్టిస్ బోర్డు వారిచే సన్మానం

**లక్ష్మణ చాంద, మార్చ్ 24 (ప్రజా జ్యోతి):** జువెనైల్ జస్టిస్ బోర్డు మెంబర్ పోతుగంటి నరేష్ కుమార్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి రాజనీతి శాస్త్రశీ లో ఇటీవల పీహెచ్డీ పూర్తి చేసినందుకు జువెనైల్ కరెక్షన్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ చార్వాక్ అసిస్టెంట్ చీఫ్ ప్రొఫెషనరీ ఆఫీసర్ నవీన్ కుమార్ మరియు జువెనైల్ జస్టిస్ బోర్డు మెంబెర్స్ వారు ఆయనను మంగళవారం రోజున శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.



## మెనూ ప్రకారం భోజనం అందించాలి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 24, (ప్రజా జ్యోతి):** విద్యార్థులకు ప్రభుత్వం నిర్దే శించిన మెనూ ప్రకారం భోజ నం అందించాలని జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా అధికారులను ఆ దేశించారు. మంగళవారం భీం పూర్ మండలం అందర్ బంద్ గ్రా మంలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆ కస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గది, సరుకు నిల్వల గది, భోజనశాల, వసతి గృహా లను పరిశీలించి మెనూ ప్రకా రం భోజనం అందించాలని, ఎప్పటికపుడు రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఆర్ ఓ ప్లాంట్ నీటి నాణ్యతను క్వాలిటీ మీ టర్ తో కొలిచి చూశారు. స్టోర్ రూమ్‌లో బియ్యం,గుడ్ల నా ణ్యతను పరిశీలించి నాణ్యత లేని వాటిని తిరిగి పంపించా లని అందేశించారు. అనంతరం ఆర్ బి ఎస్ కె వైద్య బృం దం అధికారులను విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల గురించి అ డిగి తెలుసుకున్నారు.



## నానో ఎరువులపై అవగాహన సదస్సు

**నేరడిగొండ మార్చి 24( ప్రజా జ్యోతి ):** మండలంలోని వాడూర్ గ్రామంలో మంగళవారం నానో యూరియా మరియు నానో డి.ఎ.పి వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడేపు శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మరియు శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, సాంప్రదాయ ఎరువుల కంటే నానో ఎరువులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడిని ఇస్తాయని వివరించారు. భూసారాన్ని కాపాడుకుంటూ పెట్టుబడి తగ్గించుకోవడానికి రైతులు నానో సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (ఈవో) కృష్ణవేణి, ఏఈఓ ( ఏఈఓ ) స్వర్ణలత, శాస్త్రవేత్తలు, ఆత్మ డైరెక్టర్ శంకర్ పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామస్తులు రాములు, శేఖర్, శంకర్, లింగన్న, నవీన్, అశోక్, బబ్లూ, సజిత్, బొజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీ లించిన ఎంపీడీవో రమకాంత్



**ఖానాపూర్ మార్చి 24 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మండలంలోని బావాపూర్(ఆర్) గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమాకాంత్ మంగళవారం పరిశీలించారు పూర్తిస్థాయి నిర్మాణాలు చేసి బిల్లులు పొందాలని లబ్ధిదారులతో అన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి ఎం పి ఓ చిక్యాల రత్నాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

## ఖాతాల్లో రైతు భరోసా డబ్బు లు జమ కాకపోతే ఏఈఓ లను సంప్రదించండి

**రైతులకు కాంగ్రెస్ పార్టీ అధికా ర ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి సూచ న**



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 24, (ప్రజా జ్యోతి):** రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ కానీ పక్షంలో స మీప ఏఈఓ లను సంప్రదిం చాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి సూచించారు. రైతు భరోసా నిధులు విడు దల చేసిన రాష్ట్ర ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు లకు ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు. జిల్లా వ్యాప్తం గా 1,70,310 మంది రైతులు రైతు భరోసా నిధులకు అర్హత సాధించిన వారు ఉండగా, 1, 63, 511 మంది రైతులు తమ బ్యాంకు డీటెయిల్స్ ను సమ ర్పించడం జరిగిందన్నారు. ఇం దులో 1,59, 655 మంది రై తుల వివరాలను ట్రెజరీకి స మర్పించారని తెలిపారు. కాగా 1,59,395 మంది రైతు ల ఖాతాల్లో 92 కోట్ల 61 లక్ష ల 98 వేల 379 రూపాయల ను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నా రు. రైతులు ఖాతాల్లో డబ్బుల జమ అయిన వివరాలను చూ సుకోవాలన్నారు. లేని పక్షంలో సమీప ఏఈఓ లను కలిసి త మ అకౌంట్ కు సంబంధించిన ఏమైనా సమస్య ఉంటే తెల పాలన్నారు.

# అంబేద్కర్ కూడలిలో ఘనం గా సామూహిక వందే మాత రం గీతాపాలన



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 24,( ప్రజా జ్యోతి):** వందేమాతరం గీతం మన భా రతీయతకు, స్వాతంత్ర్య పో రాట స్ఫూర్తికి ప్రతీక అని జి ల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం స్థానిక అంబే ద్కర్ కూడలిలో డా.హెచ్.వి. వజే సేవా సమితి ఆధ్వర్యం లో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాపాలన కా ర్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వ లన చేసి ప్రారంభించి, భారత మాత చిత్ర పటానికి పూల మాలలు వేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ, వందేమాతరం కేవలం ఒక గీతం మాత్రమే కాదని, అది మన భారతీయతకు, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి ప్రతీక అని కొనియాడారు. వికసిత్ భారత్ 2047, తెలం గాణ రైజింగ్ 2047 లక్ష్యా ల ను సాధించే దిశగా అభివృద్ధి బాటలో యువత పయనించ లన్నారు. వచ్చే 25 ఏళ్లలో మన దేశంతో పాటు మన రా ష్ట్రం ఆర్థికంగా, సామాజి కం గా అగ్రగామిగా నిలవాలంటే నేటి విద్యార్థులే కీలకమని, మంచి పౌరులుగా ఎదిగి దేశా భివృద్ధిలో భాగస్వాములు కావాలని యువతకు పిలుపు నిచ్చారు. నేటి కాలంలో వి ద్యార్థులు మొబైల్ ఫోన్లకు, రీల్స్ కు బానిసలవున్నారని, ఫోన్లను కేవలం ఆన్లైన్ స్టడీ మెటీరియల్ వంటి మంచి పనులకే పరిమితం చేయా లని సూచించారు. అనవసర మైన సామాజిక మాధ్యమా లతో సమయాన్ని వృథా చేసు కోవద్దని, క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు శారీరక దృఢ త్వం కోసం క్రీడలపైనా దృష్టి సారించాలని విద్యార్థులకు వివరించారు. అనంతరం కా ర్యక్రమంలో భాగంగా విద్యార్థు లు, అధికారులు, పట్టణ ప్ర ముఖులు, ప్రజలు, విద్యార్థు లతో కలిసి కలెక్టర్ సామూహి క వందేమాతరం గీతాన్ని ఆల పించారు. ఈ కార్యక్రమంలో వాజే సమితి సభ్యులు ప్రఫుల్ వాజే, దేవన్న ప్రఫుల్ యాద వ్, పట్టణ ప్రముఖులు సుహా సిని రెడ్డి, వేదా వ్యాస్, దేవిదా స్ దేశ్పాండే, విద్యార్థులు, ఉ పాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, యువత, ప్రజలు. తదితరులు పాల్గొన్నారు.

# మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అనుమతులు ఇవ్వాలి

**భూ భారతి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి**

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**పలు రెవెన్యూ అంశాలపై కలెక్టర్ సమీక్ష**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చి 24 ,( ప్రజాజ్యోతి):** మన ఇసుక యాప్ ద్వారానే ఇసుక అమ్మకాల అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం రాత్రి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, మన ఇసుక వాహనం యాప్, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, పౌర సేవల గుర్తింపు పత్రాల జారీ, తదితర రెవెన్యూ సంబంధిత అంశాలపై కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇక ముందు జిల్లాలో మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అమ్మక అనుమతులు ఇవ్వాలన్నారు. యాప్ వివరాలపై తహశీల్దార్లకు అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులంతా ఈ యాప్ పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆన్ లైన్ విధానంలో మాత్రమే ఇసుక అమ్మక కూపన్ లు ఇవ్వాలన్నారు. ఈ విధానం వల్ల ఇసుక విక్రయాల్లో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని తెలిపారు. మండలాల వారిగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలు సమీక్షించారు. అన్ని రకాల పౌర సేవల గుర్తింపు పత్రాల జారీ ప్రక్రియలో అధికారులు ఆలస్యం చేయకూడదని చెప్పారు. వెంట వెంటనే సర్టిఫికెట్ లు జారీ చేయాలని వివరించారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు సంబంధించి, ఓటర్ ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మండలాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఏడి మైన్స్ హరి ప్రసాద్, భూగర్భ జలాల శాఖ సంచాలకులు శ్రీనివాస బాబు, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాటం




**కెరమెరి, 24 మార్చి ప్రజా జ్యోతి :** భగత్ సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్ 95వ వర్ధంతి సభ ఈరోజు పిడిఎస్ యు మండల కమిటీ ఆధ్వర్యంలో కెరమెరి మండల కేంద్రంలో నిర్వహించబడింది. పిడిఎస్ యు మండల అధ్యక్షులు జాదవ్ దీపక్ నాయక్ మాట్లాడుతూ, “భగత్ సింగ్‌ల స్ఫూర్తితో అమెరికా సామ్రాజ్యానికి, యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి. నిజమైన స్వతంత్రం అంటే ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ కలిగే పరిస్థితే“ అని పేర్కొన్నారు. ఆయనరు, అమెరికా ఇరాన్‌పై చేసే యుద్ధాలు, ఇతర దేశాలపై దాడులు, దేశంలో పెట్రోల్-డీజిల్ ధరల పెరుగుదలకు కారణమని, యువత భగత్ సింగ్ స్ఫూర్తితో దేశభవిష్యత్తు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్ యు మండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి రాందాస్, మండల నాయకులు రాథోడ్ సచిన్, రాథోడ్ మహేష్, సొంకాంబ్లె ధన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

**ఎమ్మెల్యేను కలిసి విన్నవించి న సర్పంచి దినేష్**

**సిరికొండ, మార్చి 23 (ప్రజా జ్యోతి):** సిరికొండ మండలం ధర్మసాగ ర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కి తగిన నిధులు ఇవ్వాలని ఆ పంచాయతీ సర్పంచ్ జాదవ్ దినేష్ బిక్కు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉట్నూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ని కలిసి ధర్మసాగర్ గ్రామపంచా యతీ అభివృద్ధి గురించి విన్న వించారు.

# ఇచ్చోడ షాది ఖానా అభివృద్ధి కి నిధులు ఇవ్వండి

**మంత్రి అజారుద్దీన్ ని కలిసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**ఇచ్చోడ, మార్చి 23, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండల కేంద్రంలో షాదీఖాన అభివృద్ధి కొరకు రూ. 3 కోట్ల 65 లక్షలు మం జూరు చేయాలని బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ విజ్ఞప్తి చేశా రు. సోమవారం మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారు ద్దీన్ ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశా రు. ఈ సందర్భంగా స్పందిం చిన మంత్రి మాట్లాడుతూ త ప్పకుండా త్వరలోనే అనిల్ జాదవ్ కోరికను మన్నించి షా దీఖాన మంజూరు చేస్తామని తెలిపారు.

# స్టిల్ ఫోటోగ్రాఫర్స్ ఆఫ్ తెలు గు టెలివిజన్, డిజిటల్ మీడి యా నూతన కార్యవర్గం

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 23, (ప్రజా జ్యోతి):** స్టిల్ ఫోటోగ్రాఫర్స్ ఆఫ్ తెలు గు టెలివిజన్ డిజిటల్ మీడి యా ఎన్నికల్లో గెలిచిన స భ్యులు ఫెడరేషన్ వారి సమ క్షంలో ప్రమాణ స్వీకారం చేశా రు. ప్రెసిడెంట్ గా గుత్తి శంకర్, సెక్రటరీ గా శ్రీకాంత్, ట్రెజరర్ గా సి హెచ్ ఈశ్వర్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా సురేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ గా కట్టల శ్రీని వాస్, రాంబాబు, ఎక్స్క్యూటి వ్ వైస్ ప్రెసిడెంట్ గా ప్రసన్న కుమార్,జాయింట్ సెక్రటరీ గా జగన్, సురేష్, ఆర్గనైజింగ్ సె క్రెటరీస్ గా విక్కి,సూర్యకాంత్ ఈసీ మెంబెర్స్ గా రామ చం ద్రుడు, మహేష్, జనార్ధన్, వి నోద్, సిద్ధార్థ్, మధు,నరేష్ కుమార్, శివకుమార్ లు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్ని కైన ఈ నూతన కార్యవర్గం స భ్యులు సోమవారం పదవి బా ధ్యతలు ప్రమాణ స్వీకారం చేశారు.

# గురుకుల ఫలితాల్లో మెరిసిన విద్యార్థిని – అక్షర



**నేరడిగొండ, మార్చి 24 (ప్రజాజ్యోతి):** మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన నల్ల మధుకర్ – లాస్య దంపతుల కుమార్తె అక్షర ఇటీవల విడుదలైన గురుకుల ఎంట్రెన్స్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. అక్షర సాధించిన ఈ విజయం పట్ల బోథ్ లోని శిశు మందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు తేజాపూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు గ్రామ ప్రముఖులు అక్షరను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. తన విజయంలో సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అక్షర కృతజ్ఞతలు తెలిపింది.

# ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నాజీయర్ స్వామిని

**కలిసి ఆశీస్సులు అందుకున్న ఎం ఎల్ ఎ వెడ్మ బొజ్జు పటేల్**

**అల్లంపల్లి జియర్ గురుకుల అభివృద్ధికి పాటుపడతా నని హామీ**

**సంతోషం వ్యక్తం చేసిన ఆధ్యాత్మిక గురువు చిన్న జీయర్ స్వామి**



**ఖానాపూర్ మార్చి 24 (ప్రజా జ్యోతి ) :** ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామిని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడమ బొజ్జు పటేల్ మంగళవారం హైదరాబాద్ భాగ్యనగరం ముచింతల్లోని శ్రీ రామ నగర్లో గల స్వామిని ప్రత్యేకంగా దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు హైదరాబాద్లోని స్టాచ్యు ఆఫ్ ఈక్వాలిటీ వద్ద ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, జ్ఞాన మార్గానికి మార్గదర్శకులైన శ్రీ చిన్న జీయర్ స్వామి ని నిర్మల్ ఎమ్మెల్యే తోపాటు జేరె అధి నారాయణ మరో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా స్వామిజీ అల్లంపల్లి ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచిస్తూ, ముఖ్యంగా రోడ్ల సౌకర్యం మెరుగుపర్చడం ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అల్లంపల్లి అభివృద్ధిని వేగవంతం చేయడానికి కట్టుబడి ఉన్నామని, అవసరమైన చర్యలు త్వరితగతిన చేపడతామని ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. 30ఏళ్ళ క్రితం నుంచే ఖానాపూర్ నియోజకవర్గం లొని అల్లంపల్లి అడవుల్లో ఆధ్యాత్మిక విద్య కుసుమాలను తయారు చేస్తున్న చిన్న జీయర్ ఉమ్మడి అడవుల ఆదిలాబాద్ జిల్లా లోని దట్టమైన అటవీ ప్రాంతాల్లో గల బిర్సాయిపేట అల్లం పెల్లి ప్రాంతాల్లో 30ఏళ్ళ క్రితం నుంచే ఆదివాసి అడవి బిడ్డలు గిరిజనులకు ఆధ్యాత్మిక చింతన తో పాటు విద్య కుసుమాలుగా తయారుచేసి సమాజంలో నిలిపిన శిల్పి ఆధ్యాత్మిక గురువు చిన్న జీయర్ స్వామికి ఖానాపూర్ నియోజక వర్గానికి అత్యంత సాన్నిత్యం ఉంది మూడు దశాబ్దాల క్రితం దట్టమైన అడవుల్లో అన్నల( నక్సలైట్ల స్థావరాలుగా ) ప్రాంతంగా పేరంది దేశంలోనే మొట్టమొదటి ఎన్కౌంటర్ ఎదురుకాల్పులు పోలీసులకు నక్సలైట్లకు (అన్నలకు ) జరిగిన ఈ అల్లం పెల్లి ప్రాంతంలో ఆధ్యాత్మికంగా గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి నేటికీ వేలాది మందికి విద్యనభ్యసింపా చేసిన ఘనత ఆధ్యాత్మిక గురువు చిన్న జీయర్ స్వామికి దక్కడం గమనార్హం మూడు దశాబ్దాల క్రితం దట్టమైన చిట్టడవిలో ఎలాంటి రహదారి సౌకర్యాలు లేకపోయినా తన తలచిందే తనవుగా అడవుల్లో ఆధ్యాత్మిక చింతను కల్పిస్తామని ఒక సందర్భంలో సంకల్పించిన స్వామి ఈ ప్రాంతం తో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని పలు జిల్లాలకు చెందిన గిరిజనఆదివి ప్రాంతాల్లో కొన్ని గురుకులం పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను పెంపొందించారు గురువులంటే కేవలం భక్తి జ్ఞాన వైరాగ్యాలు కాకుండా ఉన్నత స్థాయి విద్యను కల్పించడం చిన్న జీయర్ స్వామి నైజానికి చిహ్నంగా బీర్సాయిపేట అల్లంపల్లి లు నిలుస్తాయి లిఅల్లంపెల్లిగ్రామానికి గురుకులానికి రహదారి సౌకర్యం కల్పిస్తా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తన నియోజకవర్గం లో ఆధ్యాత్మిక భావనతో పాటు విద్య కుసుమాలను గిరిజన ఆదివాసులకు అందిస్తున్న చిన్న జీయర్ స్వామి గురుకులం తో పాటుఅల్లం పల్లి గ్రామానికి ఎన్ని ఆటంకాలు ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు అటవీశాఖ అధికారులను ఒప్పించ దానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తీసుకొని పూర్తిస్థాయి రహదారి సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. దట్టమైన అడవులు గల జిల్లాలో గత మూడు దశాబ్దాల క్రితం పాఠశాలలు నెలకొల్పడం చిన్నజీర్ స్వామి సంకల్పానికి దాసోహం పలుకుతున్నానని కేవలం గురు బోధనలు భక్తి భావనే కాకుండా విద్యాలయాలు నెలకొల్పడం. మహానగరం హైదరాబాద్ భాగ్యనగరంలో ఆధ్యాత్మికంగా రామానుజుల స్టాచు విగ్రహం ఏర్పాటు తోపాటు 108 దివ్య సాకేత ఆలయాలు నిర్మించడం, వివిధ రకాల ఆయుర్వేద వైద్య కళాశాలతో పాటు అంగ వికలాంగుల,అందులకు విద్యను అందజేయడం జీయర్ స్వామి సేవకు దర్పణం అని కొనియాడారు ఖానాపూర్ తన నియోజకవర్గం లోని జీయర్ గురుకులాలకు తప్పకుండా రహదారి సౌకర్యాలు తో పాటు ఇతరత్రా సదుపాయాలు ఏర్పాటు చేస్తామని ఖానాపూర్ ఎం ఎల్ ఏ బొజ్జు పటేల్" ప్రజా జ్యోతి" తో అన్నారు

# సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఉద్యమం లా కొనసాగాలి

ప్రజ ల లో పోలీసుల పట్ల నమ్మకం పెంచే విధంగా విధుల నిర్వా హణ జరగాలని, విధులను నీతి నిజాయితీలను తప్పని సరి కలిగి ఉండాలని తెలిపా రు. పోలీస్ స్టేషన్ లకు మధ్య వర్తుల ను రాకుండా నేరుగా బాధితులతో ఫిర్యాదులను స్వీకరించారని తెలిపారు. జి ల్లా వ్యాప్తంగా ఆన్ సైట్ ఎఫ్ ఐ ఆర్ లు నమోదు పెరగాల ని తెలిపారు. రౌడీ షీట్లను స స్పెక్ట్ షీటర్ లను తరచూ తని ఖీ చేస్తూ వారి కదలికలను గ మనిస్తూ ఉండాలన్నారు. రికా ర్డులను ఎప్పటికప్పుడు నవీక రిస్తూ ఎలాంటి పెండెన్సీ లే కుండా చూడాలన్నారు. పోలీ స్ స్టేషన్ లవారిగా నెలరోజుల పరిధిలో నమోదైన కేసుల వి వరాలను క్షుణ్ణంగా పరిశీలిం చి, ప్రతి ఒక్క కేసు పై విచార ణ జరిపారు. కోర్టు డ్యూటీ అ ధికారుల తో ప్రతి వారం సమీ క్షిస్తూ కోర్టుల లో శిక్షణ కరిగే విధంగా దర్యాప్తు లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. కోర్టులలో సరైన శిక్షలు పడినప్పుడు ప్రజలలో పోలీసు పట్ల ఉండే నమ్మకం మరింత పెరుగుతుందని సూ చించారు. పోలీస్ స్టేషన్ లో వివిధ రంగాలలో ప్రతిభగల పరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్స హించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు బి సురేంద ర్ రావు, ఎఎస్పి లు పి మౌని క, రుత్విక్ సాయి కొట్టే, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డి ఎ స్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవ ర్ధన్, జిల్లా వ్యాప్తంగా ఉన్న స ర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైఓలు, ఐటీ కోర్, డి సి ఆర్ బి, పోలీసు కార్యాలయం సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.



# రైతు భరోసా నిధులను రైతు లు డ్రా చేసుకునేలా పూర్తి స్వే చ్ఛనివ్వాలి

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 24, (ప్రజా జ్యోతి):** రైతు భరోసా నిధులను రైతు లు డ్రా చేసుకునేలా పూర్తి స్వే చ్ఛనివ్వాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా బ్యాంక్ అధికారుల కు స్పష్టం చేశారు. మంగళవా రం కలెక్టరేట్ సమావేశ మంది రంలో లీడ్ బ్యాంక్ కార్యాల యం ఆధ్వర్యంలో జిల్లా స్థా యి జిల్లా సంప్రదింపుల కమి టీ (డిసిసి), జిల్లా స్థాయి సమీ క్షా కమిటీ (డి ఎల్ ఆర్ సి) స మావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్ష తన నిర్వహించారు. ముందు గా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉ త్పల్ కుమార్ జిల్లా నివేదిక వివరిస్తూ, ప్రయారిటీ సెక్టర్ డి పాజిట్ క్రింద రూ.4678.87 కోట్లు, ప్రయారిటీ సెక్టర్ అడ్వా న్సెస్ కింద రూ.7991.86 కో ట్లు ఖర్చు చేయడం జరిగింద ని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా మా ట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి నిధు ల పంపిణీలో బ్యాంకర్లు ప్రాధా న్యత ఇవ్వాలని, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ము ఖ్యంగా రైతు భరోసా నిధుల ను రైతుల ఖాతాల్లో జమ చే సే ప్రక్రియలో ఎటువంటి ఆ టంకాలు సృష్టించకూడదని, రైతులు తమకు కావాల్సిన పుడు ఆ నగదును డ్రా చేసు కునేలా పూర్తి స్వేచ్ఛనివ్వాల ని బ్యాంక్ అధికారులకు స్ప ష్టం చేశారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆర్థిక బలోపే తానికి కొత్తగా ఏర్పడే స్వయం సహాయక సంఘాల ఖాతాల ను, దివ్యాంగులు, వృద్ధులు, కిశోర బాలికల సంఘాల ఖా తాలను డిసిసిబి లోనే ప్రారం భించాలా చూడాలని సూచిం చారు. పర్యావరణ హిత ఇం ధన వనరులను ప్రోత్సహిం చేందుకు 'పీఎం సూర్య ఘ ర్' (రూఫ్ టాప్ సోలార్), 'పీ ఎం కుసుమ్' పథకాల పై ప్ర జలకు అవగాహన కల్పించా లని కోరారు. రూఫ్ టాప్ సో లార్ ఏర్పాటుకు ప్రభుత్వం దాదాపు ₹78,000 వరకు స బ్సిడీ అందిస్తోందని, దీనిని బ్యాంకర్లు తమ లోన్ పోర్ట్ ఫో లియోలో ముఖ్యమైన భాగం గా చేర్చుకోవాలని పేర్కొన్నా రు. వ్యవసాయ రంగంలో ఆ ధునికతను పెంచేందుకు అగ్రి కల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ద్వారా అగ్రికల్చర్ డ్రోన్ల కొను గోలుకు 40% సబ్సిడీ, వడ్డీ రా యితీతో కూడిన రుణాలు అందించాలని బ్యాంకర్లను కో రారు. మహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి పథకం కింద టైలరింగ్, మగ్గం పని, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, జనపనార సంచుల తయారీ వంటి అంశాల్లో శిక్షణ పొందిన వారికి బ్యాంకులు ఆర్థికంగా అండగా నిలవాలని సూచిం చారు. భూమి రిజిస్ట్రేషన్ల స మయంలో బ్యాంక్ ఛార్జ్ ఉన్న భూములపై తలెత్తుతున్న సాంకేతిక సమస్యల పరిష్కా రానికి తహసీల్దార్లతో సమన్వ యం చేసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పీఎం స్వ నిధి స్ట్రీట్ వండర్స్ కు అధికం గా సహాయం చేయాలని బ్యాంకు అధికారులకు సూ చించారు. పీఎంఈజీపి, పీఎం ఎఫ్ఎంఇ, పీఎం విశ్వకర్మ ప థకాల పురోగతిపై సమీక్షించారు. అనం తరం నాబార్డ్ రూపొందించిన 2026-27 ఆదిలాబాదు జిల్లా ఆర్థిక సంవత్సరపు 'పొటెన్షి యల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్' పుస్త కాన్ని కలెక్టర్, పిఓ ఆవిష్కరిం చారు. ఈ సమీక్షా సమావేశం లో ఐటిడిఎ పీఓ యువరాజ్ మర్మాట్, డిఆర్డీఓ రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనో హర్, పశు సంవర్ధక శాఖ అధి కారి రామారావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, ఆర్. బి. ఐ ఎజిఎం యశ్వంత్ సాయి, నాబార్డ్ డి డియం అబ్దుల్ రా వూఫ్, టి జి బి ఆర్ఎం గిరి నా యక్, సిఈఓ రవి, ఇతర అధి కారులు, సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.



# టీబీముక్త్ భారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**జిల్లాలో 100 రోజుల టీబీ ము క్త్ భారత్ అభియాన్ కా ర్యక్రమం ప్రారంభం**



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 24, (ప్రజా జ్యోతి):** టీబీ రహిత జిల్లాగా తీర్చిది ద్దేందుకు ప్రతి ఒక్కరు భాగ స్వాములు కలవాలని జిల్లా క లెక్టర్ రాజర్షిషా అన్నారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం భీం పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రపంచ క్షయ వ్యాధి నివా రణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని నిర్వహించిన "టీబీ ముక్త్ భారత్ అభియాన్"100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్ర మాన్ని, స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించా రు.ముందుగా పలువురు టిబి వ్యాధిగ్రస్తులు వారి అనుభవా లను, అభిప్రాయాలను కార్య క్రమంలో వెల్లడించారు. అనం తరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 24 గ్రామాలను ఇ ప్పటికే టీబీ రహిత గ్రామాలు గా ప్రకటించామని, ఇందులో రెండు ఏళ్లుగా టీబీ కేసులు లేని టక్కుగూడ గ్రామానికి 'సి ల్వర్ మెడల్' లభించిందని తె లిపారు. వచ్చే ఏడాది నాటికి మరిన్ని గ్రామాలు గోల్డ్ మెడల్ సాధించే దిశగా కృషి చేయాల ని ఆయన పిలుపునిచ్చారు. క్షయ వ్యాధిని ప్రారంభ దశ లో నే గుర్తించడం కీలకమని, ద గ్గు, బరువు తగ్గడం వంటి లక్ష ణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించా రు. వ్యాధి నిర్ధారణ అయిన వారు ఆరు నెలల పాటు క్ర మం తప్పకుండా మందులు వాడితే టీబీ నుండి పూర్తిగా కోలుకోవచ్చని భరోసా ఇచ్చా రు. ఇందుకోసం జిల్లా యం త్రాంగం అధునాతన 'హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే' యంత్రాలను అం దుబాటులోకి తెచ్చిందని, ప్రజ లు ఆసుపత్రుల చుట్టూ తిర గాల్సిన అవసరం లేకుండా గ్రామాల్లోనే పరీక్షలు నిర్వహి స్తామని తెలిపారు. అదేవి ధం గా సామాజిక అంశాలపై సై తం దృష్టి సారించాలని, జిల్లా లో బాల్య వివాహాలను అరిక ట్టి 'బాల్య వివాహ రహిత పం చాయతీలు'గా తీర్చిదిద్దాలని సర్పంచులకు సూచించారు. అలాగే, మహిళలందరికీ స మగ్ర ఆరోగ్య పరీక్షల కోసం త్వరలోనే ప్రత్యేక హెల్త్ ప్రొఫై ల్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తా మని వెల్లడించారు. మూఢ న మ్మకాలను నమ్మకుండా,వైద్య సేవల కోసం ప్రభుత్వ ఆసుప త్రులను సంప్రదించాలని ప్రజ లను కోరారు. అనంతరం ప లువురు టిబి వ్యాధిగ్రస్థులకు కళావతి ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిక్షయ్ మిత్ర కిట్ లను, టి బి నియంత్రణకు కృషి చేసిన సర్పంచ్ లకు, ఉత్తమ సేవలం దించిన ఉద్యోగులకు, స్వచ్ఛం ద సంస్థ ప్రతినిధులకు ప్రశం సా పత్రాలను అందజేశారు. తదుపరి టిబి నియంత్రణ అ వగాహన ప్రచార వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభిం చారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రాథమి క ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును సందర్శించి వైద్య సేవలపై రోగులను అడిగి తె లుసుకోవాలని, రెఫరల్ కేసు లను నిరంతరం పర్యవేక్షించా లని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు వై ద్యాధికారులు సాధన, మనో హర్, టిబి ప్రోగ్రామ్ అధికారి సుమలత, తహసిల్దార్ రమే ష్, ఎంపీడీవో గోపాల కృష్ణా రెడ్డి, కళావతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అశోక్, వైద్యులు, రోగులు, ఆయా సర్పంచ్ లు రంజన, లక్ష్మి , కోమల్, లత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అగర్ గూడా అడవి ప్రాంతం అడవి పందుల దాడిలో తీవ్ర గాయాల పాలైన



**మార్చ్ 24,సిర్పూర్ (టి): నియోజకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని పెంచికల్ పేట్ మండలం అటవీ శాఖలో ఎనిమల్ ట్రాకర్ గా విధులు నిర్వహిస్తున్న బామడ్ల సాగర్ విధి నిర్వహణలో ఆగర్ గూడ అటవీప్రాంతంలో అడవి పందుల సమూహం ఒకేసారి దాడి చేయడంతో తీవ్రంగా గాయపడడంతో సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని బలమైన గాయాలతో ఇబ్బంది పడుతున్న ఎనిమల్ ట్రాకర్ బామడ్ల సాగర్ కు వైద్యం చేయించడానికి అటవీశాఖ అధికారులు ఆసుపత్రికి తరలించారు.

## బొగ్గు పెన్షనర్లకు పెన్షన్ పెంపు కోరుతూ జంతర్ మంతర్ వద్ద ధర్నా

**మంచిర్యాల, 24 మార్చి (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా బొగ్గు రంగానికి సేవలందించిన రిటైర్డ్ కార్మికులకు సరైన పెన్షన్ అందడం లేదని, వెంటనే పెన్షన్ పెంపు చేపట్టాలని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ( ఏఐసిపిఏ ) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు మంగళవారం వినతి పత్రాన్ని పంపారు. ప్రస్తుతం బొగ్గు పెన్షనర్లు నెలకు కేవలం 1,000 నుంచి 3,000 వరకు మాత్రమే పెన్షన్ పొందుతున్నారని, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వైద్య ఖర్చుల నేపథ్యంలో ఇది సరిపోవడం లేదని అన్నారు.దీని వల్ల వృద్ధాప్యంలో ఉన్న పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఇప్పటికే 2020లో కోల్ పెన్షన్ వ్యవస్థలో లోపాలను గుర్తించి సవరణలు సూచించినప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అసోసియేషన్ విమర్శించింది. ఈ నేపథ్యంలో పెన్షన్ పెంపు కోసం ఈ నెల 30న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఒకరోజు ధర్నా నిర్వహించనున్నట్లు ఏఐసిపిఏ ప్రకటించింది. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు హాజరై మద్దతు తెలపాలని కోరింది. పెన్షన్ సమస్యను పార్లమెంట్‌లో ప్రస్తావించడం, పెన్షనర్లకు ఐక్యతగా నిలవడం, ధర్నా కార్యక్రమంలో పాల్గొని వారి గొంతును బలపరచాలని ఎంపీలను విజ్ఞప్తి చేసింది. దేశానికి ఎన్నో సంవత్సరాలు సేవలందించిన బొగ్గు కార్మికులకు గౌరవప్రదమైన జీవితం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, తక్షణమే పెన్షన్ పెంపుపై చర్యలు తీసుకోవాలని ఏఐసీపీఏ కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్ విజ్ఞప్తి చేశారు.



## జాతీయ రహదారుల విస్తరణలో భూ సేకరణ త్వరగా పరిష్కరించాలి

**మంచిర్యాల, 24, మార్చి (ప్రజా జ్యోతి):** జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా చేపట్టిన భూ సేకరణకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు సూచించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావుతో కలిసి మంగళవారం ఆయన సందర్శించి, భూ సేకరణకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న 63, 163జి జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి జిల్లాలోని భూ సేకరణ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం... ఈ నెల 28వరకు జాతీయ లోక్ అదాలత్



**మార్చి 24, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి: ప్రజాజ్యోతి:** జిల్లా ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్ పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా,కోర్టుల పరిధిలో ఉన్న వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.తక్కువ ఖర్చు తో త్వరితగతిన న్యాయం పొందేందుకు ఇది ఉత్తమ మార్గ మని పేర్కొన్నారు.ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ నీతిక పంత్ మాట్లాడుతూ..ఈ నెల28వరకు నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు పాల్గొని తమ కేసులను పరిష్కరించుకో వాలని సూచించారు.చిన్న చిన్న కేసులు,ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు వంటి అంశాలను లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకునే మంచి అవకాశం ఉందని అన్నారు.

## సిర్పూర్ (టి) నూతన ఎస్ఐ గా డి.సాగర్, బాధ్యతలు స్వీకరణ

**మార్చ్ 24, ప్రజాజ్యోతి : సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నూతన ఎస్సైగా డి. సాగర్ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సిర్పూర్(టి)నూతన ఎస్ఐ,డి.సాగర్ మాట్లాడుతూ పారదర్శకతతో జవాబుదారీ తనంతో నిరుపేదలకు అండగా సామాన్య మానవునికి తోడుగా మధ్యతరగతి వారికి ధైర్యంగా నిస్వార్థంగా విధుల పట్ల అంకిత భావంతో సేవలు అందించి ప్రజలకు సురక్షితంగా రక్షిస్తానని అన్నారు.అదేవిధంగా ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగాఉండాలని సూచించారు యువత చెడు వ్యసనాలకు బానిసై జీవితాన్ని విచ్ఛిన్నం చేసుకోవద్దని హితవు పలికారు. అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారిపై కఠిన చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# జాబ్స్ పేరుతో మోసం చేస్తు న్న "ఖి లేడి" అరెస్టు రిమాండ్

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 24, (ప్రజా జ్యోతి):** ఉద్యోగాలు ఇప్పిస్తానని పెద్ద మొత్తంలో లంచాలు పుచ్చుకొ ని మోసం చేసిన కి లేడీ ని అ రెస్టు చేసి రిమాండ్ కు తరలిం చినట్లు నార్నూరు ఇన్చార్జి సి ఐ ఎం ప్రసాద్ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఖా నాపూర్ కు చెందిన బిరుదుల మౌనిక (28) లాంటి వారు జా బ్ పేరుతో మోసం చేసే ఎంత టి వారినైనా ఉపేక్షించేది లేద ని, కఠిన చర్యలు తప్పవని నార్నూర్ ఇన్చార్జి సిఐ ఎం ప్ర సాద్ తెలియజేశారు.నార్నూర్ మండలం రాజులగూడ గ్రా మానికి చెందిన మోహిత గీ తాంజలి నిరుద్యోగ సమస్య తో బాధపడుతున్న తరుణం లో గత సంవత్సరం లో నిందితురాలు మౌనిక, బాధితురా లికి అంగన్వాడీ ఉద్యోగం ఇప్పిస్తానంటూ ఆమె వద్ద నుం డి 60 వేల రూపాయలు నగదు తీసుకుంటుంది. బాధి తు రాలు ఉద్యోగం కొరకు వేచి చూస్తూ, ఇచ్చిన డబ్బుల కొర కు అడిగినా కాలయాపన చేస్తూ, ఉన్న సందర్భంలో ఒక రోజున మీకు డబ్బులు ఇవ్వను, ఏమైనా చేసుకో అంటూ బెదిరించడంతో బాధితురాలు ఈ సంవత్సరం జనవరి 25వ తారీఖున నార్నూర్ పోలీస్ స్టే షన్లో ఫిర్యాదు చేయడంతో, ఎ స్సై శ్రీ సాయి కేసు నమోదు చే యడం జరిగిందని, సోమవా రం నిందితురాలని పట్టుకుని నార్నూర్ పోలీస్ స్టేషన్ లో అరెస్టు చేసి రిమాండ్ కు తర లించడం జరిగింది అని ఇన్చా ర్జ సిఐ ఎం ప్రసాద్ తెలిపారు. బాధితులు ఎవరైనా నిర్భయంగా జిల్లా పోలీసు సాయంత్రాంగాన్ని సంప్రదించవచ్చని వారికి జిల్లా పోలీసు యంత్రాంగం సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు ఇతరులను గుడ్డిగా నమ్మవద్దని మాయమాటలకు లొంగవద్దని సూచించారు.

# భూదందా, రూ.50 లక్షలుడిమాండ్ ముగ్గురు అరెస్ట్

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 24, (ప్రజా జ్యోతి):** మావల గ్రామం సర్వే నెం.16 7/1 కు సంబంధించిన భూమి పై అక్రమంగా ప్రవేశించి, యజ మాని రాకేష్ శర్మను బెదిరిస్తూ రూ.50 లక్షలు వసూలు చేయ డానికి ప్రయత్నించిన ఘటన లో మావల పోలీసులు ముగ్గు రు నిందితులను అరెస్ట్ చేశా రు. మార్చి 1న బొజ్జ అజయ్, గంగుల కిరణ్, పిరంగి యోగే ష్, రాజ్ సిద్ధార్థ్ (పరారీలో) కలిసి బాధితుడి భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, డబ్బు లు ఇవ్వకపోతే ప్రాణహాని కలిగిస్తామని బెదిరించారు. స్థాని కుల జోక్యం ఉన్నప్పటికీ తమ బెదిరింపులు కొనసాగించారు. మార్చి 21న అందిన ఫిర్యాదు మేరకు మావల పోలీసులు క్రైం నెం.186/2026 కింద బిఎన్ ఎస్ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా బొజ్జ అజయ్‌ను అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి ఒక ఆపిల్ ఐఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గంగుల కిరణ్, పిరంగి యోగేష్‌లను కూడా అదుపులోకి తీ సుకుని, వారి వద్ద నుంచి ఒప్పో, రియల్‌మీ మొబైల్ ఫో న్లు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ప్రధాన నిందితు డు బొజ్జ అజయ్ గతంలో కూడా ఇలాంటి నేరాల్లో పాల్గొన్న ట్లు బయటపడింది. భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు ముందుగానే కుట్ర పన్నినట్లు పోలీసులు గుర్తించారు. నింది తులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, న్యాయ స్థానంలో హాజరు పరచగా రి మాండ్‌కు తరలించారు. పరా రీలో ఉన్న రాజ్ సిద్ధార్థ్‌ను ప ట్టుకునేందుకు ప్రత్యేక బృందా లు ఏర్పాటు చేయబడ్డాయి అని తెలిపారు. ప్రజల ఆస్తి హక్కులను కాపాడటం పోలీసుల బాధ్యతగా భావిస్తూ, భూ దందాలు, బెదిరింపు లపై కఠిన చర్యలు కొన సాగుతా యని మావల ఎస్‌హెచ్‌ఓ రాహుల్ కాంత్ ఐపీఎస్ తెలిపా రు.

# అమ్మాయిల ఫోటోలు, వీడి యోలు ఫోన్లో ఉన్నందున షీ టీం ఫిర్యాదుతో కేసు

**నిందితుడి అరెస్ట్, రిమాండ్**

**టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఈనెల 19న రెండు కేసులు నమోదు**

**చట్టాన్ని ఎవరు కూడా చేతి లోకి తీసుకోవద్దు**

**ఎలాంటి సమస్యలకైనా పోలీ సులను సంప్రదించాలి**

**బలవంతంగా ఫోన్ లాక్కొని తనిఖీ చేసి దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు**

**వివరాలను వెల్లడించిన ఆది లాబాద్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు**



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 24, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 19వ ఆదిలాబాద్ పట్టణం షాద్నగర్‌కు చెందిన తౌఫీక్ ఉల్లాఖా న్ తన మొబైల్ ఫోన్ లో జూ నియర్ కళాశాలలో విద్యార్థు లుగా ఉన్నటువంటి అమ్మా యిల ఫోటోలను, వీడియో లను అసభ్యకరంగా తీస్తూ ఉ న్నాడనే షీ టీం ఫిర్యాదుతో, అతనిపై టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని టూటౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు తెలియజేశారు. మరొక కేసు అదేరోజు జరిగిన ఘటనలో నిందితుడిపై దాడి చేసిన కేసులో పలువురిపై న మోదు చేసినట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని షాద్‌నగర్‌కు చెందిన తౌఫిక్ ఉల్లాఖాన్ వేదాంత్ అకాడమీ వద్ద ఉండగా, పట్టణానికి చెందిన బండారి సంతోష్, కార్తిక్, అక్షయ్‌తో పాటు మరికొంత మంది వ్యక్తులు అతని వద్దకు వెళ్లి యువతుల ఫోటోలు సెల్ ఫోన్‌లో ఉన్నాయని ఫోన్ లాక్కున్నారు. అతనిపై చెయ్యి చేసుకున్నారు. దీంతో బాధితు డు టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, గురువారం కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా చట్టాన్ని చేతిలోకి తీసుకోవ ద్దని, ఏదైన ఉంటే పోలీసుల కు సమాచారం అందించాలని సూచించారు. యువతులు, మహిళలకు సంబంధించిన ఫోటోలు వారికి తెలియకుండా తీయవద్దని, సెల్‌ఫోన్‌లో ఉంచవద్దని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చారు.



# గురుకుల ప్రవేశ పరీక్షల్లో మెరిసిన యు.ఆర్.ఎస్ ఆదిలాబాద్ విద్యార్థులు

**అదిలాబాద్ టౌన్,మార్చి 24 ( ప్రజా జ్యోతి ):** అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల ( యు. ఆర్.ఎస్) ఆదిలాబాద్ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ఇటీవల నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్షల్లో మంగళవారం వెలుబడిన ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు గణనీయంగా విజయాన్ని సాధించారు. విజయం సాధించిన విద్యార్థులలో జాదవ్ సిద్ధు, పెందుర్ జ్యోతిరామ్, ఎస్ . శ్రవణ్, ఎస్. నాగేష్, పి.నర్సింలు, ఏ.రాజశేఖర్ గురుకుల విద్యాసంస్థల్లో సీట్లు సంపాదించి పాఠశాలకు గౌరవం తీసుకొచ్చారు.పాఠశాలలో నాణ్యమైన బోధన, క్రమశిక్షణ, ప్రత్యేక శిక్షణ కారణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. గురుకుల ప్రవేశ పరీక్షలకు ప్రత్యేకంగా నిర్వహించిన కోచింగ్ తరగతులు విద్యార్థుల విజయానికి ప్రధాన కారణమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ,మా విద్యార్థులు సాధించిన ఈ విజయంతో పాఠశాల గౌరవం పెరిగిందని,భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలని ఆశిస్తున్నాం అని అన్నారు.విజయం సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించి విద్యార్థుల ప్రతిభను కొనియాడారు.

## ఉద్యోగ-ఉపాధ్యాయులకు ఇచ్చిన ఎన్నికల హామీలు నెరవేర్చాలి

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 24, (ప్రజా జ్యోతి):** ఎన్నికల ముందు ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం అదిలాబాద్ జిల్లా కలెక్టర్ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి స మస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రా ష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీ పీటీ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆత్రం బుజంగ్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఉ ద్యోగ-ఉపాధ్యాయులకు 3 డి ఏలు పెండింగ్ లో ఉండగా, పి ఆర్ సి కమిషన్ వేసి- ఐ ఆ ర్ ఇచ్చిందని, సకాలంలో నెల వేతనం కూడా ఇవ్వడంలేదని ఆవేదనలో ఉన్న ఉద్యోగ-ఉ పాధ్యాయ, కార్మిక,పెన్షనర్లకు అధికారంలోకి రాగానే పెండిం గ్ డిఎలు చెల్లిస్తామని, అరు నెలల్లోగా పి ఆర్ సి అమలు చేస్తామని, సిపిఎస్ రద్దు చేస్తా మని, రిటైర్డ్ ఉద్యోగ- ఉపా ధ్యాయుల పెన్షన్ ప్రయోజనా లు వెంటనే అందజేస్తామని, ఎన్నికల హామీలు ఇచ్చి, అధి కారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్ర భుత్వం.. 2 సం.ల మూడు నెలలు అవుతున్నప్పటికి ఎ న్నికల హామీలు నిలబెట్టు కోక పోగా, ఉద్యోగ ఉపాధ్యాయు ల పట్ల ప్రజల్లో ద్వేషభావం క లిగే విధంగా వ్యవహరిస్తున్నద ని, గడిచిన రెండు సంవత్సరాలుగా వేల మంది ఉద్యోగ, ఉ పాధ్యాయులు రిటైర్డ్ అవ్వగా వారికి రావలసిన పెన్షన్ బకా యిలు చెల్లించడం లేదని, ఎం తోమంది రిటైర్డ్ ఉద్యోగ- ఉపాధ్యాయులు ఆవేదన చెంది మరణించారని, అయినకూడా ప్ర భుత్వం కనికరం లేకుండా వ్య వహరిస్తున్నదని, సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి దాని ఊ సే ఎత్తడం లేదని,పెండింగ్ డిఎలు 3 కాస్తా 5 గా మారాయ